RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 326 పేజీలు - 08 శుక్రవారం 17 అక్టోబర్ 2025

## జూబ్లీహిల్స్ ఎన్నికలో మద్దతు ఇవ్వండి

### - సిపిఎంను కోరిన పిసిసి చీఫ్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్16:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌కుమార్ యాదవ్‌కు మద్దతివ్వాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం జరుగుతున్న పోరాటంలో ప్రభుత్వంతో కలిసి రావాలని సీపీఐ(ఎం)ను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఎం కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో ఆయన భేటీ అయ్యారు. పార్టీ నగర కమిటీతో చర్చలు జరుగుతున్నాయని, ఈ నెల 20న జరిగే తమ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో నిర్ణయాన్ని ప్రకటిస్తామని జాన్‌వెస్లీ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. దీనిపై మహేశ్‌కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి.జ్యోతి, టి. సాగర్, మల్లు లక్ష్మి, అబ్బాస్, బండారు రవికుమార్, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.





# జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

- ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**తొలి అక్షరం/కర్నూలు,అక్టోబర్ 16:** జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' మిగతా2లో...



## మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం

సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే...

21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు

కర్నూలు సభలో సిఎం చంద్రబాబు ప్రశంసలు

**తొలి అక్షరం/కర్నూలు, అక్టోబర్ 16:** సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సిఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మిగతా2లో...

## మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

### కొండా సురేఖకు మీనాక్షి మీనాక్షి నటరాజన్ హెచ్చరిక



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్16:** తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

- న్యాయనిపుణులతో చర్చించి ముందుకు
- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత
- కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు
- మెట్రో రెండో దశపై సిఎస్ ఆధ్వర్యంలో కేబినేట్ సబ్‌కమిటీ
- డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు
- తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయలు...హాజరు కాని కొండా సురేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్16:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల మిగతా2లో...




## వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?

చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా

చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం

ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి


లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జనార్ హెచ్చరిక

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం

పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు







## మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

ఛత్తీస్‌ఘఢ్‌లో లొంగిన 170మంది మావోలు

లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు


ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

### - ఇప్పుడు ఇసికి ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్16:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటో చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించామని వాదనలు మిగతా2లో...




## బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ

పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన

హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య

ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ

# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ. 13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. ఢిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి.

ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం - షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

# మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలందరూ ప్రయోజనం పొందుతున్నారు. మీరు జీఎస్టీ 2.0తో లబ్ధి పొందుతున్నారా? లేదా? అని సభకు హాజరైన ప్రజలను చంద్రబాబు అడిగారు. లబ్ధిపొందినవారు చప్పట్లు కొట్టాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. సూపర్ సేవింగ్స్ అనేది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు ఉంటాయి. 25 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ.. సీఎంగా, పీఎంగా ప్రజా సేవలో ఉన్నారు. 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని ఉన్నారని ప్రశంసలు కురిపించారు. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు. చాలా మంది ప్రధానమంత్రులతో నేను కలిసి పనిచేశాను. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు చంద్రబాబు అన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. సరైన సమయంలో ప్రధాని మోడీ.. దేశానికి సరైన నాయకుడిగా ఉన్నారని ప్రశంసలు కురిపించిన ఆయన.. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు.. చాలా మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేశారు.. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు చంద్రబాబు.. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు.. నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో మనం 11వ స్థానం నుండి నాల్గో స్థానానికి ఎదిగామన్నారు.. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ మన సైనిక బలాన్ని నిరూపించింది.. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

## మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం.

## బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కేబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు.పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిందని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. 'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశనుక్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం**

**పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు**



**తొలి అక్షరం/శ్రీశైలం, అక్టోబర్ 16:** కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు.లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

## బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: అక్టోబర్ 16:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు అంశంపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే



పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చని చెప్పింది. 50 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆదేశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్‌ఎల్‌పీని కొట్టివేసింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలుపై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. స్టేను ఎత్తి వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌ఎల్‌పీ వేసింది. అయితే ప్రభుత్వ వాదనలు వినడాని కంటే ముందే తమ వాదనలను కూడా పరిగణనలోకి హైకోర్టులో పిటిషనర్ మాధవరెడ్డి ఇప్పటికే కెవియట్ పిటిషన్ వేశారు.

# వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్16:** వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

# బీసీ బంద్‌కు పట్టణ వ్యాపార,వాణిజ్య విద్యా సంస్థలు పట్టణ వాసులు బందుకు సహకరించాలని విజ్ఞప్తి

● 18న జరుగు బంద్‌కు సిపిఐ, ఏఐఎస్ఎఫ్‌లు సంపూర్ణ మద్దతు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 16:** బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ తో బీసీ సంఘాలు 18 రాష్ట్ర బంద్ కు పిలుపుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, బంద్ కు తొర్రూర్ పట్టణ వ్యాపార వాణిజ్య విద్యా సంస్థలు,అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్ లోపాల్గొనాలని, వారి కి మద్దతు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్ లు కోరారు.గురువారం నాడు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ లు . రిజర్వేషన్ లేక పోవటం సామాజికంగా ,రాజకీయం , ఆర్థికం గా కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని, రిజర్వేషన్ అమలు జరిగితే అన్ని కులాలకు సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో సమాన అవకాశాలు కలుగుతాయని దురుద్దేశంతో కొందరు దీనిని కోర్టులకు వెళ్లి రాజకీయం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని దేశానికి స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా ఇప్పటికైనా బీసీలకు 62 శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు ముందు సాగాలని దీని కోసం రేపు 18వ తేదీన జరుగు రాష్ట్ర బంద్కు సిపిఐ, ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ తొర్రూర్ మండల పట్టణ వ్యాపార వాణిజ్య పుర ప్రముఖులు విద్యాసంస్థల యాజమాన్యాలు అందరు సహకరించి అందులో పాల్గొనాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తున్నది.ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి పేర బోయిన కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, పసుల యాగయ్య, మంగళపెల్లి మల్లయ్య, చంద్రయ్య, యాకయ్య, అనిల్, కుమారస్వామి, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 16:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో చేపట్టే పలు సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య కోరారు.గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార ధాన్యాలను పండించేందుకు నిత్యం పంట పొలాలలో శ్రమించే రైతులకు టీ షర్ట్ లు, టవల్స్ ఇచ్చి సన్మానించారు.పిఆర్సి లయన్ తమ్మెర విశ్వేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా హమాలి కార్మికులకు టవల్స్ అందించి,చింతలపల్లి రోడ్డులో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినం సందర్భంగా కుమ్మరి కుంట్ల పాఠశాలలో విద్యార్థులు గ్రౌండ్లో కూర్చోడానికి రెండు టార్పలిన్లను అందించి,వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్సి లయన్ దామర సరేష్, క్లబ్ సెక్రటరీ లయన్ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, ఫాస్ట్ సెక్రటరీ తిమ్మి రమేష్, ఓమ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై రాజకీయ కక్షలు సరికాదు

● పత్రికా స్వేచ్ఛపై ఏపీ ప్రభుత్వ దాడిని నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 16:** సమాజానికి మూల స్తంభమైన మీడియాపై రాజకీయ కక్షలు సరికాదని, ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించినందుకు ఏపీ ప్రభుత్వ దాడులు హేయమైన చర్య అని ఐజేయు జాతీయ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు ముద్దసాని వెంకటేశ్వర్లు అన్నారు.ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు మీడియాపై దాడులను నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.ప్లకార్డులు చేతబూని చంద్రబాబు ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సాక్షి పత్రికపై చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను వినిపించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి పత్రిక ఎడిటర్ పై వరస కేసులు నమోదు చేయడం ఆక్షేపణియమన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే పత్రికలపై దాడులను ప్రజాస్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు కొత్తూరు రమేష్, బీసీ సంఘ నాయకులు కొండా వెంకన్న, కొదునూరి సధాకర్, అవారి అంజన్న, అనపురం వెంకన్న, జర్నలిస్టులు మేరుగు రమేష్, జిలుకర రాజు, చీకటి వీరన్న, వేర్పుల మహేష్, చేను రామకృష్ణ, మడిపెద్ది కార్తీక్, ఓరుగంటి సైదులు, సర్వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల డబల్ బెడ్‌రూమ్‌లకు పట్టాలి ఇవ్వాలి

● సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణకంటి రాజన్న



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 16:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న డిమాండ్ చేశారు. గురువారం తొర్రూర్ మండల కేంద్రంలో గోపాలగిరి రోడ్డు లో గల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర లబ్ధిదారులైన 280 మంది లబ్ధిదారులతో జరిగిన సమావేశం సిపిఎం పార్టీ తొర్రూర్ ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజన్న మాట్లాడుతూ, సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటే అధికారులు ప్రభుత్వం చోద్యం చూస్తా ఉన్నారు తప్ప వారికి పట్టాలిచ్చే పని మాత్రం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి నిజమైన అర్హులను గుర్తించి పట్టాలు పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా పేద ప్రజలందరూ ఐక్యంగా డబల్ బెడ్ రూమ్ ల పట్టాలు సాధించే వరకు శాంతియుతంగా పోరాడుతారని దానికి రెవెన్యూ, పోలీసు, రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి పేదలందరికీ పట్టాలి పిచ్చే అంతవరకు ఈ పోరాటం ఆగదు అని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, దోనక దుర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, జమ్మల శ్రీను, బోర స్వామి, జితేందర్, ఎండి అమీర్, తిమ్మిడి రవి, నజీర్, శోభ వరలక్ష్మి అరుణ , షమీనా, అమీనా, నాగమణి, శ్రీలత, భవాని, రాదా వసంత గడల సాయిలు, ధర్మయ్య, కృష్ణ, కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థినికి ప్రథమ స్థానం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 16:** జాతీయస్థాయి కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బానోత్ నివేదిత ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం పాఠశాలలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావుతో కలిసి విద్యార్థినికి శాలువులతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్సన్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న రవీంద్ర భారతిలో నిర్వహించిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని నివేదిత బహుమతి సాధించిందన్నారు. ఈ బహుమతిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. నివేదితను ప్రోత్సహించి జాతీయ,రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

● డిష్ సంఘం, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ పటేల్



**తొలి అక్షరం/గణపురం:** పిలిస్తే కాదు, తెలిస్తే బంద్‌లో పాల్గొనాలని గణపురం డిష్ సంఘం, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ పటేల్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం దశాబ్దాలుగా బీసీ సమాజం పోరాటం చేస్తున్నదని, ఆ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా రిజర్వేషన్ల పెంపు నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. అయితే, బీసీల రిజర్వేషన్‌లను వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి నేతలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని, ఇందువల్ల బీసీ వర్గాల ఆత్మగౌరవం దెబ్బతింటోందన్నారు. రాష్ట్రంలో 5 శాతం మాత్రమే ఉన్న వర్గం, 60 శాతం ఉన్న బీసీలను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.బీసీ రిజర్వేషన్‌లకు రాజ్యాంగ రక్షణ కల్పించాల్సిన రాజకీయ పార్టీలు, బీసీల పట్ల చిన్నచూపు చూపుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి కీలక సమయంలో బీసీల భవిష్యత్తు, ఆత్మగౌరవం కోసం హైకోర్టు తీర్పును నిరసిస్తూ, బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు అక్టోబర్ 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేపటి తరాల భవిష్యత్తు, వారసత్వ గౌరవం కోసం ప్రతి బీసీ సంఘం ఐక్యంగా ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి: ప్రాజెక్టు సూపర్వైజర్ పరిమి రజిని



**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 16:** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలంలో గల ఆమనగల్లు 2 అంగన్వాడి స్కూల్ నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ పరిమి రజిని హాజరైనారు కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలికలకు పోషకాహారము మిల్లెట్స్ చిరుధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు , మునగాకు, గోంగూర ,బచ్చలకూర, తోటకూర, క్యారెట్లు బీట్రూట్లు, పల్లీలు, బెల్లం, నువ్వులు, ఖర్జూర, గుడ్లు, మాంసాహారం ,చేపలు తీసుకోవాలని పోషకాల స్టాల్ ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. మరియు పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, విద్య వల్ల కలిగే లాభాలు, బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, చక్కెర, నూనెలు, ఉప్పు ఎక్కువ తీసుకోకూడదని పిల్లలకు తెలియజేసినారు . తదుపరి శ్రీమంతము కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని , జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ సోమేశ్వరరావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఝాన్సీ, హై స్కూల్ టీచర్లు జయమ్మ, పద్మావతి, అంగన్వాడీ టీచర్స్ అనిత, కాంతమ్మ ,శారద ,ఆశ వర్కర్ అన్నపూర్ణ, ఆయా సంధ్య, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

# ట్రస్మ మండల నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 16:** ట్రస్మ తొర్రూరు మండల నూతన కమిటీని గురువారం జిల్లా ట్రస్మ అధ్యక్షులు జయప్రకాష్ అధ్యక్షతన రాష్ట్ర ఉపాధ్యక్షులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక వికాస్ పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూరు మండల నూతన అధ్యక్షులుగా రత్న స్కూల్ వేముల రమేష్,కార్యదర్శిగా పారమౌంటు స్కూల్ కరస్పాండెంట్ రుద్రోజు రవిశంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, అభ్యాస్ హైస్కూల్ కరస్పాండెంట్ కె. నరేష్ రెడ్డి, నలంద స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 16:** తొర్రూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల 1989-90 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తోటి మిత్రుడు శీలం రామదాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ బ్యాచ్ కు చెందిన పూర్వ మిత్రులు అందరూ కలిసి కుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రామదాసు పదవరోజు సందర్భంగా ఒక క్వింట బియ్యం, ఖర్చుల నిమిత్తం రూ.16 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ మిత్రులు కుర్ర శ్రీనివాస్,అప్పలశెట్టి నాగవాణి,అలువాల సోమయ్య,మారిపెల్లి రాజు,దివిటి రాజు,భోగ జితేందర్ కుమార్, రావుల యాదగిరి,మంగళపెల్లి ఆశయ్య,అడ్లూరి వెంకటాచారి,గట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల నిర్వాకంతో లోపించిన పారిశుధ్యం..

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు



**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 16:** గ్రామస్తుల నిర్వాకంతో మండలంలోని బుగ్గబాయిగూడెంలో పారిశుద్ధ లోపించింది. డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేకపోవడంతో గ్రామంలోని వీధుల్లో మురుగునీరు నిలిచిపోయింది. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎండిఓ జితేందర్ రెడ్డి, ఎమ్మార్వో హేమలత గురువారం గ్రామంలో పర్యటించారు. పారిశుద్ధం లోపించడానికి గల కారణాలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తమ ఇంటి ముందు డ్రైనేజీలను బ్లాక్ చేయడం వల్ల మురికినీరు రోడ్డుపై చేరిందని తెలిపారు. గతంలో ఉన్న మురుగు కాలువలను పూడ్చి వేయడం వల్ల గ్రామంలో పరిశుద్ధ లభించిందని అధికారులు తెలిపారు. డ్రైనేజీ కాలువలను పునరుద్ధరించి మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ లలిత, సెక్రటరీ సబిత ,ఆర్ఐ స్పందన, మాజీ సర్పంచ్ నాగలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పత్తికొండ ఎమ్మెల్యేను ప్రధానికి పరిచయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**తొలి అక్షరం/పత్తికొండ అక్టోబర్ 16:-** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు సందర్శన సందర్భంగా గురువారం ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా శాసనసభ్యులను ఒక్కొక్కరినీ ప్రధానమంత్రికి పరిచయం చేశారు.పత్తికొండ శాసన సభ్యులు కే.ఈ.శ్యామ్ కుమార్‌ని పలకరించి .కర్నూలు జిల్లా పర్యటన కోసం ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్శన ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఉత్తేజాన్ని అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 355బూత్ స్థాయి సమావేశంలో మాగంటి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ గురువారం రోజు బోరబండ డివిజన్లో 355 బూత్ స్థాయి సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని బూతు స్థాయి నాయకులకు మహిళలకు మాగంటి సునీతని గెలిపించి కీర్తిశేషులు మాగంటి గోపీనాథ్ కి అంకితం చేయాలని బూతు స్థాయి నాయకులకు పిలుపునిచ్చారు.

## నిరుపేద కుటుంబానికి అండగా గ్రామ ప్రజలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పుల్లాయిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో రాచమల్ల మల్లయ్య మరణించారు.వారు నాయి బ్రాహ్మణ వృత్తిలో భాగంగా పుల్లాయిగూడెం గ్రామ ప్రజలకు ఎనలేని సేవలందించారు.వారు గ్రామ ప్రజలతో మంచి మర్యాదతో మమేకమై కలిసిమెలిసి ఉండేవారు.వారి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ ప్రజలు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేశారు.గ్రామ యువకులు ప్రజలు కలిసి సమకూర్చిన మొత్తం 68,500/ రూపాయలను గురువారం రోజు వారి కుటుంబ సభ్యులు రాచమల్ల లక్ష్మి కుమారుడు పాండుకి ఇవ్వడం జరిగింది.

## సిరికొండ పరామర్శ





**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని అప్పయ్యపల్లె గ్రామంలోని పల్లెబోయిన కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## ఆయుధం జారింది..



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 16:** ఆయుధం అగాథంలోకి జారింది. నోరు లేని జనాల చేతిలోని ఆయుధం అగాథంలోకి జారింది. దశాబ్దాలుగా గర్వంగా ఎత్తిపట్టుకున్న ఆయుధం చేతులు మారాక కుప్పకూలింది. కన్నీళ్ళు తుడిచి పోరాటం నేర్పిన ఆయుధం నేతల చేతుల్లో బొమ్మగ మారి బిత్తరచూపులు చూస్తుంది. ఆయుధం జారింది. సమాజాన్ని ఉన్నత విలువల వైపు మళ్ళించి ఉత్తమ సమాజాన్ని ఊహించిన ఆయుధం జారిపోయింది.. ఆశయం అలోచన ఆచరణ కార్యాచరణ దశాబ్దాలుగా మోసిన అయుధం జారిపోయింది.. మళ్ళీ లేవలేని అగాథంలోకి జారిపోయింది యుద్దంలో వైరి పక్షాల గుండెలపై పేలాల్సిన ఆయుధం వెన్ను చూపి ప్రాణాల్ని రక్షించుకోవడంచరిత్రలో నిలచిపోయేదే. మరిచిపోనిదే.. నేటి తరమైన జెన్ జీ తరానికి పోరాట రూపాన్ని జీవన గమ్యాన్ని హక్కుల అవసరాన్ని నేర్పాల్సిన ఆయుధం రాజీ పడి ద్రోహనికి పూనుకోవడం చరిత్రలో నిలిచిపోయేదే..మరిచిపోనిదే..

**- డాక్టర్ ఫిరోజ్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్**

## 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం 18న జరిగే రాష్ట్ర బంద్‌కు విజయవంతం చేయాలి

- సిపిఐ (ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాసంఘాల మద్దతు
- సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న



**తొలి అక్షరం/నరసింహుల పేట. అక్టోబర్ 16:** సబ్ డివిజన్ కేంద్రంలోని న్యూ డెమొక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ జక్కుల యాక సాయిలు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ చిర్ర.యాకన్న మాట్లాడుతూ.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యకారచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపి ఐ(ఎం-ఎల్) న్యూడెమొక్రసీ, మరియు ప్రజా సంఘాల మద్దతు ఉంటుందని ప్రకటిస్తున్నాము. అని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జేఏసీ రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సహకారం చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది. న్యాయసమ్మతమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కుల సంఘాలు, అన్ని పాల్గొని బందును విజయవంతం చేయాలని మా పార్టీ ప్రజా సంఘాలు కోరుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయపరమైన డిమాండ్ ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం నేడు భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సంస్థలు బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్ లో పాల్గొని సంపూర?ంగా మద్దతు ఇవ్వాలని మా పార్టీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ ఈ కార్యక్రమంలో , , ఉడుగుల పెద్ద లింగన్న, , లింగన్న ,నక్క యాకన్న, గద్దల లింగన్న, సంపత్, వల్లపు సాయిలు, జక్కుల యాక సాయిలు, దొనకల్ ఎల్లయ్య, ఎస కే సాజన్, దొనికే ఉపేంద్ర, యాసారపు యాకమ్మ, పాల్గొన్నారు.

## 18న బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి: పల్లెపాటి మాధవులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో విలేకరుల సమావేశంలో తాజామాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ ఏ బి సి డి వర్గీకరణ ప్రకారం చట్ట రూపంలో అమలు చేయాలని ప్రస్తుత పద్ధతిలో మోస్ట్ బ్యాక్వర్డ్ బీసీ వర్గాలు రాజకీయంగా పూర్తిగా అణగారిపోయి ఉన్నాయని జరగబోయే అక్టోబరు18న బీసీ బంద్ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు మద్దతు తెలపాలని గ్రామగ్రామాన తెలంగాణ ఉద్యమం ఏ విధంగానైతే చేశామో ఇప్పుడు కూడా అదే విధముగా బీసీ 42% రిజర్వేషన్ కోసం అదే విధంగా పోరాడి రిజర్వేషన్ సాధించుకుందాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ ఉపేందర్ నేత, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు కంకల సిద్ధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రె చంద్రశేఖర్, ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల ఆంజనేయులు, పల్లెపాటి రాజు, గౌడ సంఘ నాయకులు కారింగుల కిష్టయ్య, కురుమ సంఘం నాయకులు మోటే శేఖర్ , ఓరిగంటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు లోడి బాలమ్మ కుటుంబానికి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా మండలం ఆత్మకూరు(ఎం)మండలం కామినిగూడెం గ్రామానికి చెందిన లోడి బాలమ్మ అనారోగ్యానికి గురై మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ?5000/- ఆర్థిక సహాయం వారి కుమారుడికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మరియు తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కోర వెంకన్న నాయకులు గడ్డం దశరథ సోలిపురం అరుణ రంగ సత్యనారాయణ కొండపల్లి అబ్బ సాయిలు నాతి రాజు ఎలిమినేటి ఎల్లెందర్ పంజాల నరసయ్య నాతి స్వామి పంజాల కృష్ణమూర్తి మాధ సత్తయ్య ఎలగందుల లక్ష్మణ్ బొడిగె వెంకన్న గజ్జోస్ లింగయ్య లోడి మధు లోడి ఉపేందర్ పంజాల పెంటయ్య ఎండి హైమత్ పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బందుకు మోత్కూరు బిజెపి మండల పార్టీ తరఫున పూర్తి మద్దతు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** బిసి రిజర్వేషన్ల సాధన కోసం అక్టోబరు 18న నిర్వహించనున్న రాష్ట్ర బందును విజయవంతం చేయాలని మండలంలోని బీసీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాజకీయాలకతీతంగా వివిధ పార్టీలలోని బీసీలు నాయకులు బీసీ సంఘాలు ఈ బంద్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు గుదే మధుసూదన్ యాదవ్ పాలడుగు బీజేపీ గ్రామ శాఖ ఆళ్ల శివ ప్రసాద్,ముక్కామల గణేష్,కొంపెల్లి గణేష్,బరిగెల శేఖర్,వెండి రజనీకాంత్, గుణగంటి అలందర్,కందికట్ల అజయ్,ఫంగ శ్రీకాంత్, ముక్కామల మచ్చగిరి,శ్యామల నరేందర్,శివ,మధు,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బోరబండ 344,354 వార్డులకు ఇంచార్జిగా కల్లూరి రామచంద్రారెడ్డి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియామకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక నేపథ్యంలో బోరబండ డివిజన్ లోని 344 మరియు 354 వార్డుల ఎన్నికల కార్యకలాపాలను సమన్వయం చేయడానికి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డిని ఇంచార్జిగా నియమించారు.ఈ నియామకంతో బోరబండ ప్రాంతంలో పార్టీ బలపరచడం, కార్యకర్తల సమన్వయం,ప్రజా సమస్యల పరిష్కారం,ఎన్నికల ప్రచారం సమర్థవంతంగా జరగేలా పర్యవేక్షణ బాధ్యతలు కల్లూరి రాంచంద్రారెడ్డి నిర్వహించనున్నారు.కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు.

## పల్లెర్లలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాకింగ్‌లో ఇందిరమ్మ పనుల పరిశీలన





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామం మధీర సిద్దాపురంలో ఫిల్టర్ వాటర్ అందిస్తామని మాటిచ్చారు.పల్లెర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పనుల్లో పురోగతిపై పరిశీలించిన బీర్ల ఐలయ్య.నిరుపేద కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 సిమెంట్ బస్తాలను ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.వారు పల్లెర్ల గ్రామంలో గురువారం రోజున ఉదయపు నడకలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి మార్గాన్ని సూచిస్తూ గ్రామాన్ని ఆసాంతం చుట్టేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.పల్లెర్ల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకి భారీగా స్వాగతం పలికిన తాజా మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా తదితర నాయకులు గ్రామ ప్రజలు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ధసాని సిద్దయ్య గౌడ్, జన్నాయికోడే నగేష్,పోతగాని మల్లేశం,దొంతరబోయిన భాస్కర్, తండా శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

## బూత్ ఇంచార్జీల సమన్వయ సమావేశంలో పాల్గొని దిశనిర్దేశం చేసిన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:**హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా గురువారం రోజు బోరబండ డివిజన్ బూత్ ఇంచార్జిల సమన్వయ సమావేశంలో పాల్గొని స్థానిక ఇంచార్జిలకు దిశనిర్దేశం చేసిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ని కలిసిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,స్థానిక బూత్ ఇంచార్జిలు మల్లేష్,శ్రీలక్ష్మీ, సునీల్,రామ్మూర్తి,శౌకత్ అలీ, ఇర్ఫాన్,పూర్ణచందర్ రాజు, వెంకట చారి,మన్నె శ్రీధర్, అన్నారం గణేష్,మల్లా రెడ్డి, తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై అక్టోబరు18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్ కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో ఎంమ్మార్పిఎస్ కార్యకర్తలు జిల్లా మండల కేంద్రాలలో సీరియస్గా శ్రమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రేవంత్ రెడ్డిని ఈ విషయంలో అభినందిస్తున్నా. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బిజెపి పెద్దలు చొరవ చూపాలి.బీసీల 42% రిజర్వేషన్లకు తెలంగాణలో అన్ని పార్టీల,సంఘాల సంపూర్ణ మద్దతు ఉన్నది.బిజెపి పెద్దలు కూడా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించారు.కావున బిజెపి రాష్ట్ర పెద్దలు సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలి.సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడిన పార్లమెంట్లో చట్టం తీసుకురావాలి.తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టి 42% బీసీల రిజర్వేషన్ల సాధనలో భాగస్వామ్యమై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధనలో బీసీలందించిన సహకారం, భాగస్వామ్యం మేము మర్చిపోలేము,కావున 42% రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటంలో ఎంమ్మార్పిఎస్ భాగస్వామ్యం అవుతుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ నాయకులు బండారు రవర్ధన్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవేందర్ మాదిగ,జిల్లా కార్యదర్శి శంకర్ మాదిగ,దాసరి మహేంద్ర,బోయ కిరణ్ కుమార్,పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి నగేష్ ఆర్థిక చేయూత





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కామునిగూడెంకి చెందిన లోడి బాలమ్మ అనారోగ్యంతో నిన్న రాత్రి పరమపదించారు.ఆమె మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రేరణతో తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5,000/- అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి నాయకులు ఎద్దు వెంకన్న,కొండపల్లి ముత్యాలు,రంగ స్వామి,లోడి పెంటయ్య,లోడి మధు, దొంతరబోయిన భాస్కర్,కోరే మల్లేష్,ఉగ్గె నరేష్,దిగోజు శ్రీనివాస చారి,వీరసారపు వెంకన్న,కట్టేకోల రాము,సారగండ్ల నరేష్,బీసు నరేష్,లోడి భాస్కర్,లోడి మహేష్, మాద రవి,బీసు నరహరి,లోడి కనకయ్య,లోడి బిక్షపతి,బీసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో గాంధీనగర్ సెక్టార్‌లో పోషణ మాసంకార్యక్రమం

**• పిల్లలకు పౌష్టికాహారంతో పాటు శారీరక వ్యాయామం కూడా చాలా ముఖ్యం: సిడిపిఓ రేఖల మమత**



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 16:** మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ రేఖల మమతఆధ్వర్యంలో , గాంధీ నగర్ సెక్టార్ పరిధిలోని మిర్యాలగూడ గర్ల్స్ హై స్కూల్ లో షెడ్యూల్ లో భాగంగా "పోషణ మాసం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీడీపీఓ మమత మాట్లాడుతూ బాలికలకు పౌష్టికాహారం పైన జంక్ ఫుడ్ తీసుకోవడం వలన, కూల్ డ్రింక్స్ తీసుకోవడం వలన కలిగే అనర్థాలను గురించి వివరించడం జరిగింది.పౌష్టిక అనుబంధ ఆహారం పైన, వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ప్రకృతి సిద్ధంగా దొరికే అటువంటి ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని ప్రతి ఇంట్లో పెరటి తోటను పెంచుకోవాలని సేంద్రీయ ఎరువులతో కూడిన పంటలు పండించుకొని ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని వివరించనైనది ఆహారం తీసుకునే ముందు తీసుకున్న తర్వాత ఎలాంటి పద్ధతులను పాటించాలి అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగినది చిరుదాన్యాలను మరియు పౌష్టికాహార వంటలను వారి ముందు ప్రదర్శించి పోషకాహార ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది.ప్రస్తుత కాలంలో అధికంగా డయాబెటిస్, షుగర్ తదితర వ్యాధులు పెరుగుతున్న కారణంగా సరియైన పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా సీజనల్ పండ్లు, ఆకుకూరలు ,చిరుధాన్యలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని వివరించడం జరిగింది. అదేవిధంగా పౌష్టికాహారం తో పాటు పిల్లలకు శారీరక వ్యాయామం కూడా చాలా ముఖ్యమని వివరించడం జరిగింది.అనంతరం పౌష్టిక విలువలు కలిగిన ఆహార వంటకాలను ప్రదర్శించి వివరించడం జరిగింది. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ మేడమ్ గారు,విద్యార్థినులు తగు పౌష్టికాహార ప్రాముఖ్యత ను వివరించడం జరిగింది. అనంతరం పిల్లలకు పౌష్టికాహారం పైన వ్యాస రచన పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను బాలికలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్, స్కూల్ జిహెచ్ఎం విజయ్ కుమారి, పాఠశాల టీచర్స్, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి ..

**• రాష్ట్ర బంద్‌ను చరిత్రలో కనివిని రీతిలో విజయవంతం చేయాలి**

**• రాష్ట్ర బంద్‌కు అన్ని విద్యా సంస్థలు సహకరించాలి**

**• బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్**



**తొలి అక్షరం/మాడుగులపల్లి అక్టోబర్ 16:** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ లో పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో గోడ పత్రికను విడుదల చేసారు.ఈ బంద్ కి వివిధ విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు కుల సంఘాలు ఈ సందర్భంగా సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా భూపతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ బంద్ కు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని, బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని,ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ శ్రేణులు కలిసి వచ్చి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను చరిత్రలో కనివిని రీతిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు.రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బంధు ను విజయవంతం చేయాలని నరేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొల గుమ్మస్వామి,పందిరి రాజశేఖర్, పర్శనబోయిన లక్ష్మణ్,బోల్లేపల్లి రాజు, చిత్తలూరి శంకర్, భూపతి మహేష్ ,భూపతి విగ్నేష్ ,కొల ఉప్పెందర్ ,బొడ్డు రామకృష్ణ, బొడ్డు చంద్రశేఖర్, బంటు సైదులు, బంటు నగేష్, అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట నిరసన

**సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష - వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండంటు పిలుపు నిచ్చిన సిపిఎం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** రీజనల్ రింగ్ రోడ్డులో (ఆర్ఆర్ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, అలైన్మెంట్ ను మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని శుక్రవారం(అక్టోబరు 17న)సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష - వంటావార్పు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ఎర్రంబల్లి గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ,అంజయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించకుండా భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉన్నదని విమర్శించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన అలైన్మెంట్లు మార్చాల్సిందేనని డిమాండ్ చేశారు.ముందు నిర్ణయించిన ప్రకారం 40 కిలోమీటర్ల దూరంలో రూపొందించిన మొదటి అలైన్మెంట్ అమలు చేయాలని సూచించారు.మంత్రుల, ఎమ్మెల్యేల,పెట్టుబడిదారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని వారు విమర్శించారు. 100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని,రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు.ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ,తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండదండలు,డబ్బు,పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం,రెండు, మూడెకరాలున్న చిన్న,సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు.ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని, భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్తో అక్టోబరు 17వ తెదీన నిర్వహిస్తున్న నిరసన దీక్ష - వంటావారపు కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాసితులు గొర్ల వైకుంఠం,గొర్ల రాములు,నోముల యాదగిరి, అన్నపర్తి నరసింహ,అన్నపర్తి వెంకటేష్,అన్నపర్తి సురేష్, సిరికొండ భూమయ్య,అన్న మపర్తి ప్రమోద్,నల్లవళ్ళు చంద్రమౌళి, సిరికొండ ఎట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామాలయ కమిటీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ముఖ్య అతిథిగా హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి వారి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్ లు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.వారి తో పాటు ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్,మాదాటి శ్రీనివాస్,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్,కర్ర చెన్న రెడ్డి, రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,కొట్టకొండ గణేష్ ఎన్ ఎస్ యు ఐ బోడ శ్రీకాంత్ బానోత్ శ్రీకాంత్ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి,వజ్రాల శేఖర్ రెడ్డి,బత్తుల సుబ్బారెడ్డి, మహ్మద్ అన్వర్,చల్లా పాపి రెడ్డి, కదురు సాంబయ్య, ఇదునూరి ప్రభాకర్, రామరాపు రాము, వడ్డే సంతోష్,మహమ్మద్ అఫ్జల్ భూక్యా మీట్టు నాయక్, బోడ ప్రవీణ్ నాయక్, ఇటికల సంజీవ రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు, రామరాపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 18న జరిగే బిసి బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**- బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల నాయకులు**



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందుకు పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ విద్య, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం, రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల ప్రతినిధులు ఈనెల 18న, పాటిస్తున్న బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది.ఆశాస్త్రీయ విధానాలతో, రాజ్యాంగ విరుద్ధంగా ఆర్డినెన్సు ,జీవోలు, బిల్లులు తీసుకురావడం అవి కోర్టులలో నిలబడకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా బీసీలకు అన్యాయం చేస్తుంది. కేంద్రంలో ,రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ బీసీలను తమ రాజకీయ అవసరాల కోసం,అధికారం కోసం ఉపయోగించుకుంటున్నవినేడు బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఈ రెండు పార్టీలు అడ్డుపడుతున్నవి.బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రాజకీయ, విద్య ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాలు చేసి తొమ్మిదోవ షెడ్యూల్ ప్రకారం బీసీల రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలి.తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల ప్రతినిధులు నిన్నటి రోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి ఈనెల 18న జరిగే బందుకు మద్దతు తెలియజేయాలని కోరిన సందర్భంగా రాష్ట్ర పార్టీ బీసీల రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. రాష్ట్ర పార్టీ పిలుపు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి ఆదేశాల మేరకు నెక్కొండ మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈనెల 18న తలపెట్టిన బందులో బీసీలకు అండగా ఉండాలని రిజర్వేషన్ల అమలుకు బీసీ సంఘాలకు అండగా నిలబడాలని, ఈ సందర్భంగా పిలుపునిచ్చినరు ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య,.సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మండల నాయకులు బొల్లెబోయిన వీరస్వామి,కారింగుల సురేష్ గౌడ్,మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి,మాజీ వార్డు సభ్యులు తోట సాంబయ్య,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల అనిత ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** యాదాద్రి ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కళ్లెం అండాలు కిష్టయ్య కూతురి వివాహానికి బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ఐలయ్య.

# నెల్లికుదురులో ఇసుక ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

**వేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ బైక్‌పై బీభత్సం**

**తొర్రూరు దుబ్బ తండాకు చెందిన భరత్ స్పాట్‌లోనే మృతి**

**ప్రమాదం తర్వాత ట్రాక్టర్ డ్రైవర్ పరారీలో...**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 16:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి స్టేజీ ప్రాంతంలో ఇసుక ట్రాక్టర్ కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. తొర్రూరు దుబ్బ తండాకు చెందిన ధారావత్ భరత్ బైక్‌పై ప్రయాణిస్తుండగా, వేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఎదురుగా ఢీకొట్టింది. పంతులు తండా సమీపంలోని కాల్వ మార్గంలో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొన్న ప్రభావం తీవ్రంగా ఉండటంతో భరత్ అక్కడికక్కడే మృతి చెందాడు.

# ప్రమాదకరంగా కరెంటు స్తంభాలు







**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 16:** రామన్నపేట మండల కేంద్రం నుంచి లక్ష్మాపురం గ్రామం వరకు అరచేతిలో ప్రజల ప్రాణాలు రూట్ మ్యాప్ ప్రకారం వెయ్యని కాంట్రాక్టర్ చూసి చూడనట్లు కాంట్రాక్టర్కు సహకరిస్తున్న కరెంటు అధికారులు రామన్నపేట మండలం నుంచి లక్ష్మాపురం గ్రామం వరకు హై టెన్షన్ లైన్ సింగిల్ విండో ఆఫీసు నుంచి లక్ష్మాపురం వరకు రూట్ మ్యాప్ ఉండగా కాంట్రాక్టర్ అధికారులు ప్రజల ప్రాణాలు ఏమైతే మాకేంది అని రోడ్డుకు ఇరువైపుల స్తంభాలు నాటించి ప్రతి స్తంభానికి సిసి పోయాల్సి ఉండగా అంతా నా ఇష్టం అని కాంట్రాక్టర్ తానుకు నచ్చిన చోట సీసీ పోస్తూ మిగతా చోట్ల అదేవిధంగా ఉంచడం రామన్నపేట బీసీ కాలనీ నుంచి కుమ్మరి కుంట వరకు రోడ్డుకు ఒక ఫీట్ దూరంలో స్తంభాలు నాటించడం పెద్ద గాలి దుమారం వస్తే ఆ యొక్క స్తంభాలు వరికి హై టెన్షన్ కరెంటు వల్ల ప్రజల ప్రాణాలు పోయే అవకాశాలు ఉన్నాయికుమ్మరి కుంట వద్ద నాటిన స్తంభం చిన్న గాలి దుమారానికి నేలమట్టం కావడం జరిగినదిఆ సమయంలో ప్రయాణికులు ఎవరూ లేరు కావున అదృష్టం కొద్ది పది పొలం వైపు ఒరిగింది రోడ్డు మీద పడితే ప్రజలకు ముప్పే కదా అధికారులు కాంట్రాక్టర్ నేటికైనా మనసు మార్చుకొని పాత రూట్ మ్యాప్ ప్రకారం మాత్రమే స్తంభాలు నాటాలని రామన్నపేట నుంచి లక్ష్మాపురం వరకు ఉన్న ప్రజలు కోరుకుంటున్నారు



## ఆర్మీ నుంచి రిటైర్... గడ్డి మందుతో ముగింపు కుటుంబ ఆందోళన, అసహనం, ఆఖరి నిర్ణయం!

మద్యం అలవాటు ఆరోగ్యాన్ని ఛిద్రం చేసింది

"తాగొద్దు" అన్న వారి మాటే కాలం చేసిందా?

గడ్డి మందు సేవించి మహబూబాబాద్ ఆస్పత్రిలో మృతి

కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు

ఎస్సై కరుణాకర్ దర్యాప్తు ప్రారంభించారు



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 16:** ఇనుగుర్తి చెందిన సంగం సారయ్య (తండ్రి రామస్వామి) ఆర్మీలో సేవలు అందించి పదవీ విరమణ పొందిన వ్యక్తి. కుటుంబంతో ఇంటిపట్టునే జీవితం కొనసాగిస్తున్న అతడు కొంతకాలంగా మద్యానికి అలవాటుపడి రోజురోజుకూ ఆరోగ్యం కోల్పోయాడు. ఇటీవల మళ్లీ మద్యం కోసం వెళ్లబోతుండగా కుటుంబ సభ్యులు ప్రాణాలకు ముప్పు వస్తుందని హెచ్చరించారు. కానీ ఆ మాటలే అతని మనసును గాయపర్చాయి."నన్ను తాగనీయడం లేదని ఇంట్లో అందరూ అడ్డుకుంటున్నారు" అనే మనోవేదనతో 15.10.2025 న గడ్డి మందు తాగి కుప్పకూలిపోయాడు. కుటుంబసభ్యులు వెంటనే మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించినా చికిత్స పొందుతూ అతను చివరి శ్వాస విడిచాడు. ఈ ఘటనపై కుమారుడు సంగం రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కరుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వడ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 16:** రామన్నపేట మండలం పల్లివాడ కక్కిరేణి గ్రామంలో యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ మార్కెట్ లోకి వెళ్లి తడిసిన ధాన్యాన్ని పరిశీలించినారు అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని చెత్త తాలు మట్టి పేల్లలు లేకుండా చూసుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో రామన్నపేట తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి ఆర్ఐ రాజేష్ కుమార్ సింగిల్ విండో సీఈవో జంగారెడ్డి వివిధ గ్రామాల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు సూచనలు పాటించాలి


**- ఏజాజ్ అలిఖాన్ రామన్నపేట వ్యవసాయ అధికారి**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 16:** రామన్నపేట మండల వ్యాప్తంగా రైతులు వరి కోత మిషన్ ఓనర్స్ డ్రైవర్స్ గమనించగలరువరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలి (తాలు లేకుండా ఉంటుంది)కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ ఆన్ లో ఉండాలికోత మిషన్ యొక్క ఆర్పిఎం 19 టు20 కు పై ఉండాలిగేర్ స్పోర్ట్ ఏ టు నుంచి బి వన్ లో పెట్టి కోతకోయించాలి అని పత్రికా సమావేశంలో తెలిపినారు

## దేవి రెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం మునిపంపుల గ్రామంలో ఉచిత కంటి పోర చికిత్స శిబిరం

**- దేవి రెడ్డి సావిత్రమ్మ మాజీ సర్పంచ్ మునిపంపుల**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 16:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో దేవిరెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం ఈనెల 22 నుండి 28 వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం గ్రామంలోని భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ దేవి రెడ్డి సావిత్రమ్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిస్నాతులైన కంటి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారికి కంటి అద్దాలను ఉచితంగా అందజేయడంతోపాటు కంటి శు క్లాం (పొర) ఉన్నవారికి ఆపరేషన్ ను కూడా ఈనెల 26 నుండి 30 వరకు ఆపరేషన్ నిర్వహిస్తారని ఆమె తెలిపారు. మునిపంపుల గ్రామ ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాల కోసం తోలుపునూరు చంద్రశేఖర్ 83090 02045, బొడ్డుపల్లి వెంకటేశం 95504 25433 ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

## మన బడి - మన భవిష్యత్తు: ఇనుగుర్తిలో పాఠశాల పునర్నిర్మాణానికి గ్రామస్తుల సంకల్ప ప్రస్థానం ప్రారంభం"

పిల్లల చదువును కుటుంబాలు నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమన్న రవీంద్ర

యువత చెడు అలవాట్లకు గురవకుండా తల్లిదండ్రులు ముందుకు రావాలని పిలుపు

ఉపాధ్యాయులతో సమన్వయమే విద్యార్థి భవిష్యత్తు బాట: సూచన

చరిత్ర ఉన్న బడిని కాపాడటం ఇనుగుర్తి పౌరుల బాధ్యతగా స్పష్టం

పూర్వ విద్యార్థులు, పెద్దల చేతులు కలిస్తే మార్పు అసాధ్యమే కాదన్న అభిప్రాయం

"గ్రామ విద్యాభివృద్ధి కమిటీ" రూపుదిద్దుకున్న తొలి రోజు... తొలి తీర్మానాలు

బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షుడు దార్ల రాంమూర్తి, సెక్రటరీ రూపారాణి

ఒకటి నుంచి పదో తరగతి వరకు 'దత్తత తరగతులు' పద్ధతి ప్రారంభం

విరాళాల సేకరణకు కార్పస్ ఫండ్ ఆలోచన వేగంగా ముందుకు

పెద్దలు, దాతలు, ఉపాధ్యాయులు, ఎన్ఆర్ఐల ఉత్తేజకర భాగస్వామ్యం





**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 16:** "బడి మనది.. పిల్లలు మనవారు.. బాధ్యత కూడా మనదే!" ఈ ఆలోచనతో ఇనుగుర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజలు సమిష్టిగా ముందుకు అడుగేశారు. గురువారం పాఠశాల ప్రాంగణంలో జరిగిన గ్రామస్థులు–తల్లిదండ్రుల సమావేశం విద్యాభవిష్యత్తుకు దిశానిర్దేశకంగా నిలిచింది. ఈ సమావేశానికి వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ ప్రజల్లో చైతన్యం నింపే ప్రసంగం చేశారు.పిల్లల చదువుపై శ్రద్ధ తగ్గిన కుటుంబాల్లోనే చెడు అలవాట్లు, మాదక ద్రవ్యాల ప్రాధాన్యం పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయులను సంప్రదించడం, పిల్లల ప్రగతిని తెలుసుకోవడం తల్లిదండ్రుల ప్రధాన కర్తవ్యమని గుర్తుచేశారు.ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలల చరిత్రను ప్రస్తావిస్తూ, ఇక్కడ చదివినవారు ఎన్నో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. "మంత్రమేమీ కావాలి, మనసుంటే మార్పు వస్తుంది" అని గ్రామస్థులపై బాధ్యత ఉంచారు. రాజకీయాలు, కులాలు పక్కనబెడితే పాఠశాల అభివృద్ధి సాధ్యమని చెప్పారు.ఈ సందర్భంగా "ఇనుగుర్తి గ్రామ విద్యాభివృద్ధి కమిటీ"ని అధికారికంగా ప్రకటించారు. దార్ల రాంమూర్తి కమిటీ అధ్యక్షుడిగా, హైస్కూల్ హెడ్‌మిస్ట్రెస్ రూపారాణి సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. వద్దిరాజు దేవేందర్, గంజి శ్రీనివాస్ రెడ్డి, గంజి కళావతి–రాంరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ గంజి జితేందర్ రెడ్డి గౌరవ సలహాదారులుగా నియమితులయ్యారు. ప్రాథమిక హెడ్‌మాస్టర్ బి. వీరన్న, గంజి రాజేందర్ రెడ్డి కో–కన్వీనర్లుగా అనుబంధమయ్యారు.తరగతుల వారీగా దత్తత పథకాన్ని ప్రవేశపెట్టి, బొబ్బిలి మహేందర్ రెడ్డి, తమ్మడపల్లి కుమార్, పింగిళి శ్రీనివాస్, గుజ్జునూరి బాబురావు, ఆవుల యాకన్న, సొప్పరి రవి, గంజి శోభారాణి, దార్ల భాస్కర్‌లకు తరగతి బాధ్యతలు అప్పగించారు. "బడికి చేయూత మన చేతులతొనే" అంటూ ప్రతిజ్ఞ చేయించారు.అభివృద్ధి కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, దాతలు భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు.సమావేశంలో కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, విద్యాపురం నాగేశ్వర్ రావు, గంజి బుచ్చిరెడ్డి, చిన్నాల కట్టయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, పప్పుల వెంకన్న, వల్లంల మురళి, గుజ్జునూరి వెంకన్న, కంచనపల్లి వెంకన్న, బోల్ల కొమురయ్య, వర్ధోలు అశోక్, పొన్నం కవిత, దత్తాత్రి, పద్మ, ప్రశాంత్, సుధీర్, సలీమ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మండల కిరాణం( బెల్ట్)సంఘం వైన్ షాపులో టెండర్ వేయడం పూర్తి

• నెక్కొండ కిరణం (బెల్ట్) సంఘం సభ్యులు





**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని కిరాణం (బెల్ట్ )సంఘ సభ్యులందరూ కలిసి మండల కేంద్రంలోని సభ్యులందరి ఆధ్వర్యంలో 16/ 10 /2025 న 8 వైన్స్ షాపులకు టెండర్లు ప్రక్రియలో పాల్గొనడం, టోకెన్ కోసం టెండర్లను వేయడం జరిగిందని పత్రిక ముఖంగా మండల కిరాణం బెల్ట్ సంఘ సభ్యులందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు వెమిశెట్టి పూర్ణచందర్, పెద్ద కొర్పోల్ , పబ్బతి సుధాకర్, చిన్న కొర్పోల్, వెమిశెట్టి శ్రీహరి, పెద్దకొర్పోల్, పసునూటి రామ్మూర్తి, చంద్రుగొండ, గై సతీష్, పెద్ద కొర్పోల్, ఒరుగంటి సమ్మయ్య పనికర,కొండపల్లి వెంకటేశ్వర్లు వెంకటాపురం, కొయ్యడ సుధాకర్ చిన్నకొర్పోల్, చీదర రమేష్ అలంకాని పేట, ఆడెపు శ్రీనివాస్ అప్పల్ రావు పేట, పెద్ద కొర్పోల్ లక్ష్మణ్, ఊడుగుల క్రాంతి కుమార్ అప్పల్ రావ్ పేట,బండారి రమేష్ తోపనపల్లి, పనికర రాజు ,సూరిపల్లి కొంకాల రవి, నెక్కొండ మండల కిరాణం (బెల్ట్ )సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన మృతురాలికి పూల మాల వేసి నివాళి అర్పించిన మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**తొలిఅక్షరం/మరిపెడ:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బోడా అమృతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ భాస్కర్ తల్లి అయినా మీరాబాయి హార్ట్ స్ట్రోక్ తో మరణించారు వెంటనే విషయం తెలుసుకున్న మహబూబాద్ జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వెంటనే మృతురాలి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసానిచ్చారు నవీన్ రావు వెంట మరిపెడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పానుగోతు వెంకన్న గంధసిరి కృష్ణ బోడా రెడ్డి మరియు బోడ అమృతండా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బందుకు దండోరా సంపూర్ణ మద్దతు

• బీసీ 42% రిజర్వేషన్‌ల సాధన పోరాటంలో ఎంఆర్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు బందుకు దండోరా సంపూర్ణ మద్దతు • ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, ఎంఏస్ఎఫ్ శ్రేణులు మాదిగ ఉద్యోగస్తులు ఎస్సీ ఎస్టీ వర్గాల సోదరులు,అగ్రవర్ణ పేదల సోదరులు సామాజిక న్యాయన్ని కోరుకునే ప్రతి ప్రజా స్వామిక వాది బంద్లో భాగస్వామ్యం కావలి • ప్రజలందరూ స్వచ్ఛందంగా బందుకు సహకరించాలి • ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 16:** బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై అక్టోబరు18న జరుగు తెలంగాణ రాష్ట్ర బందుకు ఎంఆర్పీఎస్ సంపూర్ణ మద్దతు. బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో ఎంఆర్పీఎస్ కార్యకర్తలు సీరియస్ గా శ్రమించాలని పిలుపు. సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రేవంత్ రెడ్డిని ఈ విషయంలో అభినందిస్తున్నాం. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా బీసీల జనాభా కనుగూనంగ రిజర్వేషన్లను కల్పిస్తూ అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.ఆ విషయం కూడా ప్రస్తుతం సుప్రీంకోర్టులోనే ఉంది. బీసీల స్థితిగతులపై పరిపూర్ణ అంశాలతో రిజర్వేషన్లు కేటాయించిన ప్రాధాన్యతను వివరించే 15000 పేజీలతో కూడిన ఫైల్ ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకందించింది. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బిజెపి పెద్దలు చొరవ చూపాలి.బీసీల 42% రిజర్వేషన్లకు తెలంగాణలో అన్ని పార్టీల, సంఘాల సంపూర్ణ మద్దతు ఉన్నది.బిజెపి పెద్దలు కూడా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించారు. కావున బిజెపి రాష్ట్ర పెద్దలు సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలి.సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడిన పార్లమెంట్లో చట్టం తీసుకురావాలి. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టి 42% బీసీల రిజర్వేషన్ల సాధనలో భాగస్వామ్యమై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి.50% అనే రిజర్వేషన్ల నిబంధన తొలిగిపోతే ఎస్సీ,ఎస్టీ, బీసీలకు జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల పెంపు జరుగుతుంది.సామాజిక న్యాయం దక్కుతుంది.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధనలో బీసీలందించిన సహకారం,భాగస్వామ్యం మేము మర్చిపోలేము, కావున 42% రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటంలో ఎంఆర్పీఎస్ భాగస్వామ్యం అవుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామీ మాదిగ తెలిపారు.

## తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమీక్ష సమావేశం

సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు

పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ఎమ్మెల్యేలు బండారు లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 16:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా తెలంగాణ భవన్ లో సోమాజిగూడ డివిజన్ ఇన్చార్జిలతో, మరియు బూత్ స్థాయి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా డివిజన్ డివిజన్ ఇన్చార్జిలతో, మరియు బూత్ స్థాయి నాయకులతో ఉప ఎన్నికల ప్రచారంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మేస్థితిలో నగరవాసులు లేరు

● బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్

● మాగంటి సునీతకు మద్దతుగా రహమత్ నగర్‌లో ఇంటింటి ప్రచారం చేసిన రవీందర్ యాదవ్ ,పార్టీ శ్రేణులు





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 16:** ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నగరవాసులు నమ్మే స్థితిలో లేరని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మాగంటి సునీతకు మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన ప్రజలను పట్టించుకోవడం లేదనే భావన ప్రజల్లో ఉందని, ప్రచార సమయంలో ప్రజలే స్వచ్ఛందంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కారు గుర్తుకు ఓటు వేస్తామని చెప్పడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఘోరంగా విఫలమైందో తెలుస్తుందని అన్నారు. ఉచిత బస్సు మినహా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సాధించలేదని, కేవలం ప్రచారాలకు విమర్శలకు ప్రాధాన్యతలను కాలయాపన చేస్తుందే తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న పాపను పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలను పొందిన ప్రజలు మరో మారు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కారు గుర్తు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని, కేసీఆర్ నాయకత్వాన్ని బలంగా నమ్ముతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**


**మొత్తం 80 మంది లబ్ధిదారులకు రూ. 80,09,280 విలువైన చెక్కులు అందజేత**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 16:** పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి ఆర్థిక సహాయంగా దోహదపడుతుంది, అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరి కూడా మండలానికి సంబంధించి 69 చెక్కులు, కొత్తూరు మండలానికి చెందిన 11 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కు సంబంధించిన చెక్కులను మొత్తం 80 మంది లబ్ధిదారులకు రూ. 80,09,280 విలువైన చెక్కులు ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపడుచులకు అండగా షాది ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు నిరంతరం ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. మహిళలు ఈ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మండలాల నాయకులు లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# శబరిమలైకి అయ్యప్ప స్వాముల పాదయాత్ర



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 16:** స్వామి అయ్యప్ప సేవలో మాలధారణ వేసిన భక్తులు శబరిమలైకి పాదయాత్రతో బయలుదేరారు.స్థానిక శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తులకు గురుస్వామి శ్రీ గిరీష్ సతీషన్ నాయర్ ఇరుముడులు కట్టి వారిని సాగనంపారు.ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమ్రోగింది. భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. స్వాములు నిఖిల్ స్వామి, ప్రశాంత్ స్వామి,మహేందర్ స్వామి,రోహిత్ స్వామి,మణి స్వామి పాదయాత్రకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో సీకేర రమేష్, మల్లేష్ స్వామి,శ్రీను స్వామి, సిద్ధాల శ్రీనాథ్ తదితరులతో ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# బంద్ ఫర్ జస్టిస్ జయప్రదం చేయండి: సాయిని యాదగిరి



**తొలి అక్షరం/వలిగొండ, అక్టోబర్, 16:** వలిగొండ మండల కేంద్రంలో స్వర్ణకారుల భవనంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీలు ,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ఈ సమావేశం అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ " బంద్ ఫర్ జస్టిస్ " అనే పిలుపుతో రేపు 18న జరగబోయే బందుకు వ్యాపార



వాణిజ్య సంస్థలు ,విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పిలుపులో పాల్గొనాలని పిలుపునిచ్చారు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ ,ఉద్యోగ భద్రత కు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బిఎస్పి మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షులు బాలా చారి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని బిక్షపతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ లింగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి సత్తిరెడ్డి,శేర్క శివయ్య, బోళ్ళ శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, తస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేష్, సిపిఎం మండల నాయకులు గర్దాస్ నరసింహ, కొండూరు సత్తయ్య, సిపిఐ నాయకులు బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, మేర సంఘం అధ్యక్షులు సోమేష్, బిఎస్పి చేకూరి అజయ్, జువ్వగోని శంకరయ్య, మస్కు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కండువా కప్పి సత్కరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి

● జిల్లా మండల అభివృద్ధి అంశాలపై సమగ్ర చర్చ

● "ఫోన్‌లో మాట్లాడతాను" అంటూ నెంబర్ నోట్ చేసిన సీఎం రేవంత్

● నెల్లికుదురు అభివృద్ధి పథానికి నాంది పలికిన భేటీ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 16:** మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నెల్లికుదురు నాయకుడు యాదవ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో కలవడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం స్వయంగా కండువా కప్పి ఆత్మీయంగా పలకరించడంతో సమావేశానికి ఉత్సాహవంతమైన వాతావరణం నెలకొంది.యాదవ రెడ్డి తొలి అక్షరం రిపోర్టర్ తో మాట్లాడుతూ"జిల్లా పరిస్థితులు, నెల్లికుదురు మండల అభివృద్ధి అవసరాలు, పరిష్కారం కావాల్సిన ముఖ్య సమస్యలు అన్నింటినీ వివరించాను" అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, "ఈ అంశాలపై ఫోన్‌లో మరింతగా మాట్లాడుకుందాం" అంటూ తన సిబ్బంది ద్వారా ఫోన్ నెంబర్ తీసుకున్నారని తెలిపారు."సీఎం స్పందించిన తీరు, చూపిన గౌరవం నాకు ప్రత్యేక ఉత్సాహం కలిగించింది. త్వరలో ఫోన్ ద్వారా మాట్లాడినప్పుడు మండల అభివృద్ధి ప్రణాళికను పూర్తిగా ఆయన దృష్టికి తీసుకెళ్తాను" అని యాదవ రెడ్డి వ్యాఖ్యానించారు

# కాంగ్రెస్ ప్రభుత్వానికి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

● కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. అభినవ్

● స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన సడలింపు అందరికీ సంతోషం



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 16:** ఇద్దరు పిల్లలకు మించి సంతానమున్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనను మంత్రివర్గం పునరాలోచన చేసిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తరఫున మంత్రివర్గ కేబినెట్ సమావేశం తర్వాత ప్రకటన చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. అభినవ్ ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు పిల్లల నిబంధన ఉండటం వల్ల చాలామంది ఎన్నికలలో పోటీ చేసేందుకు అర్హులు కాలేకపోయారని, ఇప్పుడు ప్రభుత్వం ఈ నిబంధనలను సడలించడం ఎంతోమంది ఆశావహులకు ఎన్నికలలో పోటీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించడం, రాష్ట్ర మంత్రుల కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైనది.షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అదేవిధంగా ఎంతో ధైర్యంగా, ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా, ప్రతి ఒక్కరు నాయకులుగా ఎదగడానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నాయకులందరి తరఫున, ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పోటీకి అర్హులుగా నిలుస్తారని కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం జి. అభినవ్ సంతోషం వ్యక్తం చేశారు.

# తిరుమల పరకామణి సేవలో షాద్ నగర్ వాసులు





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 16** తిరుమల పరకామణి సేవలో షాద్ నగర్ చెందిన యోగా గ్రూప్ సభ్యులు స్వామి వారి ఉండి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నీల రవీందర్ మరియు షాద్ నగర్ యోగ సభ్యులు సోమ శ్రీనివాస్, రేజింతల రవికుమార్, గుంత సత్యనారాయణ, మంచిని రవి, శివ కరుణాకర్, తదితరులు పరకామన సేవలో పాల్గొన్నారు.

# సీతారాంపురంలో ఏలంద్ర కన్నుమూత

**పేదరికపు గోడలమధ్య విలవిలలాడుతున్న కుటుంబం**

**ఇల్లు లేని దుస్థితి... మానసిక సమస్యలతో కుమార్తె**

**మొత్తం భారాన్ని మోయాల్సిన ఒక్క కొడుకు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 16:** నెల్లికుదుర్ మండలంలోని సీతారాంపురం గ్రామంలో విషాదం నెలకొంది. సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న గొల్లపెల్లి ఏలంద్ర గురువారం మృతి చెందారు. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు – వారందరికీ పెళ్లిళ్లు అయినా, కుటుంబపు కష్టాలు మాత్రం మూతపడలేదు. ఇంట్లోనే ఉండే మానసిక వికలాంగతతో బాధపడే నాలుగోవ కుమార్తె ఈ కుటుంబానికి అదనపు భారం.ఏలంద్రకు ఒక్కగానొక్క కొడుకు వివాహితుడు. అతనికి ఇప్పటికే ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. తల్లి మరణంతో బాధ్యత మొత్తం అతని భుజాలపై పడింది. తండ్రి గీత కార్మికుడిగా జీవనోపాధి చూసుకున్నా, పేదరికం మాత్రం ఎప్పుడూ వీడలేదు. ఇంత పెద్ద కుటుంబానికి ఇప్పటిదాకా సొంతిల్లు కూడా లేదు. ప్రభుత్వ ఇల్లు కోసం ఏళ్లు గడిచినా చేయూత రాలేదు. "ఇంతమంది ప్రాణాలకు గుడిసె ఓటమే లేకుండా ఎలా ఉంటారు?" అన్న ఆవేదన ప్రతి గ్రామస్థుడి కళ్లలో కనిపిస్తోంది.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

**18న బీసీల బంద్ కు సంపూర్ణ మద్దతు**

**లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 16:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై 18న బీసీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేల అందరూ ఐక్యతతో ముందుకు సాగాలన్నారు.

# మాదకద్రవ్యాల వ్యసనంలో విద్యార్థులు

**- తల్లిదండ్రులు,ఉపాధ్యాయులదే కీలకపాత్ర**

**- మల్కాజిగిరి ఏసీపీ ఎస్.చక్రపాణి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు) అక్టోబర్ 16:** నేటి సమాజంలో విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యసనానికి గురవడం అత్యంత ఆందోళన కలిగించే విషయమని మల్కాజిగిరి ఏసీపీ ఎస్.చక్రపాణి ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్ దేశ పౌరులైన యువత ఈ ఉచ్చులో చిక్కుకోవడం దేశ భవిష్యత్తుకే పెను ప్రమాదమని ఆయన హెచ్చరించారు.ఈ సమస్యను సమూలంగా పరిష్కరించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు మొగ్గు చూపడానికి గల కారణాలు, నివారణ చర్యలపై ఏసీపీ చక్రపాణి వివరణ ఇచ్చారు. **విద్యార్థులను వ్యసనం వైపు నెట్టే కారణాలు: ఒత్తిడి:** చదువుల ఒత్తిడి, పరీక్షల భయం, తోటి విద్యార్థుల ఒత్తిడి (పీర్-ప్రెషర్) వంటి వాటి నుంచి తాత్కాలిక ఉపశమనం పొందడానికి కొందరు విద్యార్థులు మాదకద్రవ్యాలను ఆశ్రయిస్తున్నారు. **కుతూహలం:** సరదా కోసం, కొత్త అనుభవాల కోసం ప్రయత్నించే కుతూహలమే క్రమంగా వ్యసనంగా మారుతోంది. **మానసిక సమస్యలు:** డిప్రెషన్, ఆందోళన, ఒంటరితనం వంటి మానసిక సమస్యలతో బాధపడేవారు ఉపశమనం కోసం వీటిని ఉపయోగించే అవకాశం ఉంది. **కుటుంబ వాతావరణం:** కుటుంబంలో ఆప్యాయత లోపించడం, తల్లిదండ్రుల మధ్య గొడవలు, ఇంట్లో మాదకద్రవ్యాల వినియోగం వంటి అంశాలు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. **చెడు సహవాసం:** సరైన స్నేహితులను ఎంచుకోకపోవడం, చెడు సహవాసం కూడా వ్యసనానికి ప్రధాన కారణం. **సులభంగా లభ్యం:** కొన్ని ప్రాంతాలలో మాదకద్రవ్యాలు సులభంగా లభించడం కూడా వ్యసనం పెరగడానికి దారితీస్తోంది. **తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు - ఏసీపీ సూచనలు:** ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ...పిల్లలను మాదకద్రవ్యాల వ్యసనం నుండి కాపాడటంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని నొక్కి చెప్పారు. **నిరంతర సంభాషణ:** పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలి.వారి సమస్యలను వినాలి, పరిష్కారాలు చూపాలి.వారి దైనందిన విషయాలు, స్నేహితుల గురించి తెలుసుకోవాలి. **పర్యవేక్షణ:** పిల్లల వస్తువులు, గదిని అప్పుడప్పుడు తనిఖీ చేయాలి.అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే ఆరా తీయాలి. అయితే, ఇది వారి వ్యక్తిగత గోప్యతను గౌరవిస్తూ చేయాలి. **మంచి అలవాట్ల ప్రోత్సాహం:** ఆటలు, పుస్తకాలు చదవడం, సంగీతం వంటి మంచి అలవాట్లను ప్రోత్సహించాలి. **ఆదర్శంగా నిలవడం:** తల్లిదండ్రులు ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండి పిల్లలకు ఆదర్శంగా నిలవాలి. **నిపుణుల సహాయం:** పిల్లల్లో మాదకద్రవ్యాల వాడకం లక్షణాలు కనిపిస్తే భయపడకుండా, వెంటనే నిపుణులు, కౌన్సిలర్ల సహాయం తీసుకోవాలి. **కుటుంబ బంధాల బలోపేతం:** కుటుంబంలో ఆప్యాయత, ప్రేమ, గౌరవం ఉండేలా చూసుకోవడం ద్వారా పిల్లలకు మానసిక స్థైర్యం లభిస్తుంది. **చదువుపై తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమన్వయం:** విద్యార్థుల విద్యాభ్యాసానికి, మానసిక అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం చాలా అవసరమని ఏసీపీ తెలిపారు.**నిరంతర సంప్రదింపులు:** తల్లిదండ్రులు తరచుగా ఉపాధ్యాయులతో మాట్లాడి పిల్లల ప్రగతి, ప్రవర్తన గురించి తెలుసుకోవాలి. **మాదకద్రవ్యాలపై అవగాహన:** అనుమానాస్పద ప్రవర్తన కనిపిస్తే తల్లిదండ్రులకు తెలియజేసే విధంగా ఉపాధ్యాయులు కూడా మాదకద్రవ్యాల వ్యసనంపై అవగాహన కలిగి ఉండాలి. **ఉపాధ్యాయుల బాధ్యత:** ఉపాధ్యాయులు విద్యార్థులను మాదకద్రవ్యాల వ్యసనం నుండి కాపాడటంలో కీలక పాత్ర పోషించాలని ఏసీపీ చక్రపాణి అన్నారు.అవగాహన కల్పించడం: మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, భవిష్యత్ పై ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి.**ప్రవర్తనను గమనించడం:** విద్యార్థుల ప్రవర్తనలో అసాధారణ మార్పులను గమనించి, కౌన్సిలింగ్ ఇవ్వాలి. **జీవిత నైపుణ్యాలు:** విద్యార్థులకు ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలి వంటి జీవిత నైపుణ్యాలను నేర్పించాలి. విద్యార్థులను మాదకద్రవ్యాల వ్యసనం నుండి రక్షించడం అనేది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అంతటి సామూహిక బాధ్యత అని ఏసీపీ చక్రపాణి పునరుద్ఘాటించారు.అవగాహన, ప్రేమ, పర్యవేక్షణ, సరైన మార్గదర్శకత్వంతో మనం మన యువత భవిష్యత్తును సురక్షితం చేయగలమని ఆయన సందేశమిచ్చారు. మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

- 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి
- తెలంగాణ బీసీ మహాసభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 16:** రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేంతవరకు బలమైన ఉద్యమాలు చేయాలని తెలం గాణ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షుడు మెట్టుకాటి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పిలుపు నిచ్చారు.తెలంగాణ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు పిలుపుమేరకు ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించబడుతుంది. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ మహాసభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమం కేవలం ఒక ప్రాంతానికి లేదా పార్టీకి సంబంధించినది కాదు ఇది ప్రతి బీసీ వర్గానికి సంబంధించిన న్యాయమైన హక్కు కోసం సాగుతున్న పోరాటం. 42% రిజర్వేషన్లు సాధించే వరకు మా ఉద్యమం ఆగదు," అని తెలిపారు.18 నా ఉదయం షాద్ నగర్ ముఖ్య కూడలిలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. షాద్ నగర్ మరియు పరిసర ప్రాంతాల బీసీ సంఘాలు, ముదిరాజ్ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని బీసీలకు సంఘీభావం తెలియజేయాలని ఆయన కోరారు.ఈ బంద్‌లో పాల్గొని ఉద్యమ విజయానికి తోడ్పడాలని తెలంగాణ బీసీ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు.

# అక్రమ ఇసుక రవాణా ఆపండి

**స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు గండ్ర ఆదేశాలు**



**తొలి అక్షరం/భూపాలపల్లి అక్టోబర్ 16 :** జిల్లాలో ఇసుక రవాణాపై పర్యవేక్షణ లోపాలు చోటు చేసుకోకూడదని, కఠినంగా వ్యవహరించాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, అటవీ, మైనింగ్, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన రీచ్‌ల నుండి మాత్రమే ఇసుక రవాణా చేయాలని స్పష్టం చేశారు.లబ్ధిదారుల జాబితా, పూర్తి చేసిన పనుల వివరాలు ఎంపీడీవోలకు సమర్పించాలని, పూర్తి అయిన పనులకు ఇసుక రవాణాను నిలిపివేయాలని ఆదేశించారు. జిల్లా ప్రజలకు మాత్రమే ఇసుక సరఫరా ఉండాలని, ఇతర జిల్లాలకు రవాణా పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు.అక్రమ ఇసుక నిల్వలు కనబడితే వెంటనే సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటాం," అని ఎంఎల్ఏ గండ్ర హెచ్చరించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని, కూపన్ లేని వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై జరిమానాలు విధిస్తామని తెలిపారు.ఇందిరమ్మ గృహనిర్మాణదారులు తమ గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా కూపన్ పొందాలని, గుర్తించిన రీచ్‌ల నుండి మాత్రమే ఇసుక రవాణా చేయాలని సూచించారు. ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో ఇసుక రవాణా నిషేధమని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై సస్పెన్షన్ చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవోలు కలిసి జిపివోలకు అవగాహన సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రీచ్‌ల వద్ద రెండు షిఫ్టుల్లో పర్యవేక్షణ ఉండేలా అధికారులను నియమించాలని ఆదేశించారు.జిల్లాకు ఎలాంటి చెడు పేరు రాకుండా పారదర్శకంగా, నిస్పక్షపాతంగా, కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణా నియంత్రణ బాధ్యత అన్ని శాఖలపై ఉందని, శాఖల మధ్య సమన్వయం ఉంటేనే ఫలితాలు వస్తాయని తెలిపారు. ప్రతిరోజు కూపన్ జారీ వివరాలు సమర్పించాలని, తక్షణ సమాచారాన్ని వాట్సప్ గ్రూప్‌లో పంచుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ట్రాక్టర్‌ల జాబితా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అటవీ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, డిపిఓ శ్రీలత, అలాగే మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి అదనంగా 90 కోట్లు మంజూరు

- సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు



**తొలి అక్షరం/హన్మకొండ, అక్టోబర్16:** మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 90 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మామునూరు ఎయిర్‌పోర్ట్ విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, రన్‌వే పొడిగింపు, లైటింగ్, సెక్యూరిటీ ఫెన్సింగ్ వంటి కీలక పనుల కోసం రాష్ట్ర 90 కోట్ల నిధులను మంజూరు ఇస్తూ జీవో జారీ చేసిందని తెలిపారు. వరంగల్ ప్రజల దీర్ఘకాల స్వప్నం అయిన మామునూరు విమానాశ్రయం త్వరలో నే పూర్తి స్థాయి కార్య కలాపాలు ప్రారంభించబోతోందని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత చొరవతో మరో అడుగు ముందుకు పడింది అని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ భూ సేకరణ నిమిత్తం ఇప్పటికే 205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎయిర్పోర్ట్ అభివృద్ధి నేడు 90 కోట్లు విడుదల చేయడం పట్ల ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ ప్రాజెక్ట్‌పై చూపుతున్న దృష్టి అభినందనీయమని ఎంపీ పేర్కొన్నారు. ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అన్నారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ఒక ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. వరంగల్ నగరం, హనుమకొండ, కాజీపేట ప్రాంతం అభివృద్ధికి మామునూరు ఎయిర్‌పోర్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల కలల్ని సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం: మంత్రి సీతక్క









**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 16:** పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బయ్యా ప్రమీల ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొని గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నమని, పేదల బాగోగుల పట్ల ప్రజా ప్రభుత్వం నిజమైన శ్రద్ధ చూపుతోందని అన్నారు. "ఇందిరమ్మ ఇళ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తుంది. పేదల కలల ఇళ్ల రూపంలో ఈ పథకం ప్రతిబింబిస్తోంది" అని పేర్కొన్నారు.రైతు-కూలీలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వమే నిజమైన ప్రజా ప్రభుత్వం అని ఆమె తెలిపారు. "రైతును రాజుగా చూడాలనే సంకల్పంతో సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. తొమ్మిది నెలల్లోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ చేశాం. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కట్టిస్తున్నాం" అని వివరించారు.అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, 17 లక్షల పాత కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు సాగుతున్నాయి అని సీతక్క స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని సీతక్క ఆరోపించారు.